

2లో

## పదునైన ఆయుధం తో దాడి - తలకు తీవ్ర గాయాలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 18 శనివారం సంపుటి : 29 సంచిక : 16

# విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు..

## - ప్యాకేజీ ప్రకటించిన కేంద్రం




(అగ్ని ప్రతినిధి, విశాఖపట్నం)

విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరులూదింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న కర్మాగారాన్ని పునరుజ్జీవింపజేయడానికి ముందుకొచ్చింది. ఇందుకోసం రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్యాకేజీకి గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

### ఆర్థిక ప్యాకేజీ తక్షణం అమల్లోకి..

“ఇది భారీ రివైవల్ ప్యాకేజీ. స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కు.. పోర్టు ఆధారిత స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్ల తరబడి సమస్యలు వేధిస్తున్నాయి. విశాఖ ఉక్కుకు ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ తక్షణం అమల్లోకి వస్తుంది. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్లు ప్రారంభమవుతాయి ఆగస్టు నాటికి 3 బ్లాస్ట్ ఫర్నేస్లు అందుబాటులోకి వస్తాయి. ముడి సరకు సరఫరా కోసం ఎన్ఎండీసీతో చర్చిస్తున్నాం.ఆత్మనిర్భర్ భారత్లో విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుంది.దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కీలక పాత్ర. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కార్మికులకు శుభాకాంక్షలు” అని అశ్వినీవైష్ణవ్ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన రోజు నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిలతో సమావేశమై కర్మాగారం పునరుజ్జీవంపై చర్చలు జరుపుతూ ఉన్నారు.ఇటీవల ప్రధానిని మరోమారు కలిసి విశాఖ ఉక్కుకు అవసరమైన ఆర్థిక సాయం అందించా కోరారు. దీనిపై విభిన్న కోణాల్లో చర్చించిన అనంతరం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటి ఈ ప్యాకేజీకి ఆమోదం తెలిపింది.

### నష్టాల నుంచి గట్టెక్కించేందుకు

ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ ఉక్కు కర్మాగారం 2023-24లో . 4,848. 86 5, 2022-235 5.2,858.74 5 నష్టాన్ని మూటగట్టుకొంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో స్టీల్ ప్లాంట్పై ప్రత్యేక దృష్టి సారించారు.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్లాంటును సందర్శించారు.ప్లాంటు నిలదొక్కుకోవడానికి రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ ఎంపీ శ్రీభరత్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నేతలుఆయనకు విన్నవించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర ఉక్కుశాఖ ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద.. జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరకుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్ల చొప్పున రెండు విడతల్లో సాయం చేసింది.

### సమగ్ర ప్రణాళికతో ముందుకు..

వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పుల భారం, తగినంత ముడిసరకు లేకపోవడం, కోర్టు ఎటాచ్మెంట్లు, ఇన్సాల్వెన్సీ ప్రొసీడింగ్స్ తో విశాఖ ఉక్కు కర్మాగారం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. వీటిని తీర్చడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే కష్టాల నుంచి తప్పించడానికి ఒక సమగ్ర ప్రణాళికను

2లో

# ఇక చెప్పేది లేదు .. చర్యలు తప్పవు

## - సీఐ ప్రభాకర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జనవరి 17): సర్కిల్ పరిధిలో ఆటో డ్రైవర్లు, వారి పద్ధతులు మార్చుకోవడం లేదని ఇక చెప్పేది లేదు అంటూ సీఐ ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు... గత కొద్దిరోజులుగా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు నిత్యం ఆయన ఆటో డ్రైవర్లకు తగు సూచనలు అందజేస్తూనే ఉన్నారు. కానీ వారు తమ పద్ధతులను మార్చుకోక పోవడంతో శుక్రవారం

2లో

## రామయ్య స్వామి వారి కి

# రక్షణ కరువు....!



- కేబుల్ వైరు దొంగిలించిన దొంగలు...
- బిక్కుబిక్కుమంటున్న ఆటోనగర్ చిరు వ్యాపారులు...
- ఒక్కొక్కరిగా మార్కాపురం చేరుకుంటున్న ఆటోనగర్ వ్యాపారులు....
- లక్షల్లో పెట్టుబడులు పెట్టి ఇంటికి వెళ్తే నిద్ర రాని పరిస్థితి
- రాత్రి పగలు తేడా లేకుండా దొంగతనాలకు పాల్పడుతున్న వైనం...

2లో

## పదునైన ఆయుధం తో దాడి - తలకు తీవ్ర గాయాలు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, గిద్దలూరు(జనవరి 17): మండలంలోని దేవనగరం గ్రామంలో రూ. 50 నగదు చెల్లింపు విషయంలో కోటేశ్వరరెడ్డి అనే వ్యక్తిపై గ్రామానికి చెందిన శ్రీకాంత్ పదునైన ఆయుధంతో దాడికి పాల్పడ్డాడు. కోటేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో గిద్దలూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. శ్రీకాంత్ తండ్రి నరసింహులు గ్రామంలో మద్యం బెల్టు షాపు నిర్వహిస్తున్నాడని బాధితులు ఆరోపించారు. 2 రోజుల క్రితం నరసింహులు, నారాయణరెడ్డిపై దాడి చేయగా ప్రశ్నించినందుకు కోటేశ్వర్ రెడ్డి పై నరసింహులు కుమారుడు శ్రీకాంత్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇక చెప్పేది లేదు ..చర్యలు తప్పవు

**మొదటి పేజి తరువాయి**

తీవ్రస్థాయిలో వారిని హెచ్చరించారు. పరిమితికి మించి వాహనాలలో పలుమార్లు తెలియజేసిన ఆటో డ్రైవర్లు వారి పద్ధతులు మార్చుకోవటంలేదని ఆయన అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబంతో సుమారు పది నుండి 20 కుటుంబాలు నాశనం అవుతున్నాయన విషయాన్ని పలుమార్లు మీకు తెలియజేశానని ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిమితికి మించి ఆటోలలో ఎవరిని ఎక్కించుకొనవద్దని తెలియజేస్తూనే ఉన్నానని కానీ మీరు పద్ధతులు మార్చుకోవడం లేదని సి ఐ తెలిపారు. ఈ సందర్భంగా పరిమితికి మించి ప్రయాణం చేస్తున్న ఆటోలపై జరిమాన విధించారు. వారి వివరాలు సేకరించారు. న్యాయబద్ధంగా ఎవరైనా బాధ్యతలను విధులను నిర్వహించాలని ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే తాను ఉపేక్షించే పనిలేదని ఆయన ఆటో డ్రైవర్లను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. వారి వివరాలను సేకరించారు. భవిష్యత్తులో నిబంధనలకు విరుద్ధంగా చర్యలు చేపట్టే వారిని ఏ ఒక్కరిని తాను ఉపేక్షించనని నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు. పరిశీలన కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## రామయ్య స్వామి వారి కి రక్షణ కరువు....!

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం(జనవరి 17) : మండలంలోని దరిమడుగు గ్రామంలోని ఆటోనగర్ లో ఉన్న రాములవారి గుడి కి రక్షణ కరువైంది. ఆలయం లోని కేబుల్ వైరు, పైపులైన్ పట్టపగలే దొంగిలించడం గమనార్హం. మద్యం మత్తులో పొలాలలో ప్యానెల్ బోర్డులు, సోలార్ బ్యాటరీలు ఎత్తకెళుతుండడం ఆందోళన కలిగించే అంశం. గుడిని సైతం వదలకుండా దొంగతనాలకు పాల్పడుతుండడం పట్ల జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని గుడి నిర్వాహకులు వల్లెల తిరుపతిరెడ్డి కోరారు. సుమారు పదివేల రూపాయల కేబుల్ వైరు దొంగిలించినట్టు ఆయన మీడియాతో తెలిపారు.




## విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు..

**మొదటి పేజి తరువాయి**

తయారు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇదివరకే పార్లమెంటు స్థాయీ సంఘానికి చెప్పింది. దానిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆ సంఘం పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది. దాని ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఈ ప్యాకేజీకి ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది.

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం

విశాఖ స్టీల్ ప్లాంట్కు కేంద్ర ప్యాకేజీపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. రివైవల్ ప్యాకేజీ కింద కేంద్రం ?11,440 కోట్లు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.

### ఆంధ్రుల కలను తెచ్చిన కేంద్రం - సీఎం చంద్రబాబు

విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ఇది ఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయం. విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదు. విశాఖ ఉక్కుకు ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్ర ప్రజలకు ఇకపై అన్నీ మంచి రోజులే. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు" అని చంద్రబాబు అన్నారు.

### లక్షలాది జీవితాలను మార్చే మంచి నిర్ణయం
– లోకేశ్

విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించడంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన స్పందిస్తూ.. "ఉక్కు రెక్కల ఆయుధాలతో ఏపీ కొత్త శిఖరాలకు ఎదుగుతుంది. ఇది లక్షలాది జీవితాలను మార్చే మంచి నిర్ణయం. కూటమి ప్రభుత్వంలో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి.విశాఖ ఉక్కుకు పూర్వవైభవనం వస్తుంది. విశాఖ ఉక్కును కాపాడుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆయన కృషిని దగ్గర నుంచి చూశా. లక్షల మందికి ఉపాధి కల్పించే ప్లాంట్ను కాపాడినందుకు ప్రధాని మోదీ, నిర్మ సీతారామన్, కుమారస్వామికి నా కృత్ఞతలు" అని లోకేష్ తెలిపారు.

## వలస కూలీలకు అవగాహన కల్పించిన ఎస్ఐ అనిల్ కుమార్



అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 17): మండలంలోని దేవరాజు గట్టు నుండీ దోర్నాల వెళ్ళే రహదారిపై పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలకు సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు.ఒకఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బ్రతుకుదెరువు కోసం వెళ్లే కూలీలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చమటోర్చి పనిచేస్తే వచ్చే కూలి కంటే ప్రమాదం జరిగాక వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.కాదు కూడదని ఎవరైనా పరిమితికి మించి ఆటోలలో కూలీలను తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. దయచేసి కూలీ కోసం వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తలు పాటిస్తూ జీవితాన్ని గడపాలని కోరారు. అదేవిధంగా దేవరాజు గట్టు కొండ ప్రక్కన మూల మలుపులో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రాంతంగా గుర్తించిన సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జెసిబిల సహాయంతో దగ్గరుండి తొలగించారు. ఈ అవగాహనలో పెద్దారవీడు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# తిప్పాయపాలెం నికరంపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 17): మండలం లోని తిప్పాయపాలెం, నికరంపల్లి గ్రామాల యందు శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం హెచ్.ఓ రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మిరప పంటను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. మంచుతో కూడిన తేమ వాతావరణం కారణంగా మిరప పంటలో ప్రస్తుతం రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది.తదుపరి తిప్పాయపాలెం, నికరంపల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.యం.ఐ.పీ డి.సి యం ఓబయ్య మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ద్వారా రాయితీపై డ్రిప్, స్ప్రింక్లర్లు ఇవ్వడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిప్పాయపాలెం, నికరంపల్లి రైతుసేవాకేంద్రం సిబ్బంది శివశంకర్ నాయక్, గణేష్ రైతులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో గంటవానిపల్లె టీం విజయం





అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జనవరి 17): శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో శుక్రవారం జరిగిన 3 వ రౌండ్ మొదటి మ్యాచ్ లో యర్రగొండపాలెం మండలం ఇందిరానగర్-గోల్డెన్ బాయ్స్ టీం పై దోర్నాల మండలం కొత్తూరు - గంటవానిపల్లి చంద్రశేఖర్ అన్న సైన్యం టీమ్ 44 పరుగుల తేడా తొ ఘన విజయం సాధించింది.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం


# హిందూ మహాప్రస్థానం అభివృద్ధికి కలసిరండి




స్మశాన వాటిక ప్రధాన వైకుంఠ ద్వారం

మధ్యలో నిలిచిన దహన కార్యక్రమం చేయు ప్రదేశపనులు



నీటి బోరు ఏర్పాటు

కర్మ కాండల నిర్వహణకు గదులు ఏర్పాటు


**- అన్ని పాటులు భంగపాటుకె ఎల్లబాటలు వల్లకాటికే**

**- దహన కార్యక్రమ భవన నిర్మాణము కోసం దాతలు అవసరం**

అగ్ని న్యూస్, తర్లుపాడు (జనవరి 17):

మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గల హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు 70 శాతం పూర్తి కాగా స్మశానం లో కర్మ కాండలకు రూమ్, బోర్, డోర్ లూ స్మశానం లో మట్టి నిర్వహణ అన్ని పూర్తి కాగా దహనం చేసేందుకు పెద్ద స్లాప్ తో కూడిన రూమ్ నిర్మాణం,స్మశానం చుట్టూ కంచె ఏర్పాటు పనులు, రూమ్ లలో బండలు పనులు మిగిలిపోయాయని వాటి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కశెట్టి జగన్ కోరారు కొంత మేర పనులకు తర్లుపాడు లో మహాప్రస్థానం అభివృద్ధి కొరకు ఇప్పటివరకు దాతలు సహకరించారని, ఇంకా కొరవ పనులకు దాతలు ఉంటే ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.తర్లుపాడు గ్రామం లో ఎవరైనా చనిపోతే దహనం చెయ్యాలి అంటే ముళ్ల పొదలతో దర్శనం ఇస్తు దహన కార్యక్రమాలు చేసుకోవాలంటే నానా అవస్థలు పడాల్సిన దుస్థితి ఉండేదని, అలాంటి దుస్థితిలో ఉన్న స్మశాన వాటికలో చిల్ల చెట్లను ముళ్ల పొదలను తొలగించి గుంతల మయంగా ఉన్న స్మశాన వాటికను 300 ట్రక్కుల మట్టి తో చదును చేసి స్మశాన వాటిక ఆవరణలో కర్మ కాండలు చేసుకోవటానికి రూము, బాత్ రూమ్, నీటి కోసం బోరును ఏర్పాటు చేశారు. అయితే దహనము చేయు ప్రదేశం లో స్లాప్ నిర్మాణం కోసం, స్మశాన వాటిక చుట్టూ కంచె నిర్మాణానికి దాతల కోసం ఎదురుచూస్తున్నారు ఎవరైన దాతలు ఉంటే కశెట్టి జగన్ 6304109799 ఫోన్ పే కి పంపగలరు అని అన్నారు.స్మశాన వాటిక అభివృద్ధి కి సహకరించండి

**- ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తర్లుపాడు కశెట్టి జగన్ బాబు**

తర్లుపాడు గ్రామం లోని స్మశాన వాటికకు అభివృద్ధికి ఇప్పటి వరకు సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,మృతదేహన్ని దహనము చేయు ప్రదేశంలో వర్షభావం లో దహన కార్యక్రమం నిర్వహించేందుకు స్లాప్ నిర్మాణం, స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ పనులు పెండింగ్ లో ఉన్నాయి అని దాతలు ముందుకు రావాలని కంపదాకా తొండ పరుగు గాలిబోతే కట్టెవొరుగు అన్ని పాటులు భంగపాటుకే ఎల్ల బాటలు వల్లకాటికే అని పుట్టుక తో మనం ఏమి తీసుకురాము మరణం తో ఏమి పట్టుకోని పోము ఈ రెండిటి నడుమ నాలుగు మంచి పనులు చేసి పోవాలి అని అందుకే గ్రామ ప్రజలకు ఉపయోగ కరమైన స్మశాన అభివృద్ధికి దాతలు రావాలని కోరుతున్నాను.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

18 శనివారం , జనవరి 2025

# దోర్నాలలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ ప్రభాకర్ రావు



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల, (జనవరి 17): మండల కేంద్రం పెద్ద దోర్నాల్లోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణ యందు మండలంలో వివిధ గ్రామాలలో తిప్పేటువంటి ఆటో డ్రైవర్లకు ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు శుక్రవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని పరిమితికి మించిన ప్యాసింజర్ ఆటోలలో ఎక్కించరాదని ముఖ్యంగా ఆటోలలో వెనకవైపు, నిలబడి సైతం ప్యాసింజర్ ను తోలుతున్నారని ఇలా చేయడం వలన ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే భారీ ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. కనుక ప్రతి ఒక్కరూ పరిమితికి మించి ప్యాసింజర్లు ఎక్కించు కోకుండా రూల్స్ ను పాటించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క వాహనానికి అన్నిపత్రాలు పోర్సులో ఉండాలని అలా లేనియెడల ఆటోలపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని సరియైన రీతిలో వాహనాలను నడిపి ప్రమాదాలకు చోటు లేకుండా చూడాలని ఆయన వారికి సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో దోర్నాల ఎస్సై వి. మహేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 17) : రాయవరం లోని రైల్వే బ్రిడ్జి వద్ద రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. మృతుడు పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి గా గుర్తించారు.రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగు జాతి మరువని మహనీయుడు శ్రీకృష్ణ దేవరాయలు



- ఘనంగా జయంతి వేడుకలు

అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 17): దేశభాషలందు తెలుగు లెస్స అని పలికిన శ్రీకృష్ణదేవరాయల యొక్క జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం మార్కాపురం బీసీ భవన్లో నిర్వహించడం జరిగింది. 15వ శతాబ్దంలో మార్కాపురం ప్రాంతాన్ని సందర్శించిన శ్రీకృష్ణదేవరాయల వారు, చెన్నకేశవ ఆలయంలోని మధ్యరంగం మండపాన్ని నిర్మించడంతో పాటు వేణుగోపాల స్వామికి, ఆండాలమ్మకు, లక్ష్మీనరసింహస్వామికి, రంగనాయక స్వామి వార్లకు ఉప ఆలయాలను కూడా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో నిర్మించినటువంటి విషయాన్ని ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలిపారు. చరిత్రకారులు తెలిపిన దాని ప్రకారంగా పై ఆలయాలతో పాటు మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో రామానుజ స్వామి వారి ఆలయం, ఆల్వార్లను కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. అంతేకాకుండా రాయలవారు ప్రధాన గాలిగోపురం మొదటి అంతస్తును కూడా నిర్మించారని, కోనేరు నిర్మాణం కూడా వారి చేతుల మీద జరిగిందని కోనేటికి నాలుగు వైపులా నాలుగు ఆంజనేయ స్వాముల ఆలయాలను కూడా ఏర్పాటు చేశారని తెలిపారు.వేణుగోపాల స్వామి వారి ఆలయాన్ని కూడా కోనేటి వద్దని ఏర్పాటు చేశారని దక్షిణం వైపున ఉన్నటువంటి ఆంజనేయస్వామి భారీ కాయడై ఉండి మీసాలు కలిగి ఉంటారని పి ఎల్ పి యాదవ్ తెలిపారు..

కోనేటికి నాలుగు వైపులా కూడా నాలుగు ఆంజనేయస్వామి దేవాలయాలు ఏర్పాటు చేయడం వెనక గొప్ప విశేషం ఉందని కూడా చరిత్రకారుల ద్వారా తెలిసిందని ఆయన తెలిపారు అదే విధంగా ఆలయంలో లోపల ఉన్నటువంటి ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న రెండు విజయ స్తూపాలు కూడా వినుకొండ దుపాడు సీమలను గెలిచినప్పుడు రాయల వారు ఏర్పాటు చేశారని ఆయన తెలియజేశారు..

వీటితోపాటు నాలుగు మాడవీధుల గుండా లక్ష్మీ చెన్నకేశవుని ఊరికింపు కార్యక్రమాలు జరపడం కోసం నాలుగు మండపాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పారువేట కార్యక్రమం నిర్వహించడం కోసం దసరా సంక్రాంతి మండపాలను కూడా ఏర్పాటు చేసినటువంటి ఘనత శ్రీకృష్ణదేవరాలకి దక్కుతుందని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు..

స్వయంగా శ్రీకృష్ణదేవరాయలు తన ఆముక్తమాల్యాదలో తాను యాదవ్ వంశీయుడినని బహిరంగపరిచారని రాయలవారి యొక్క కీర్తి ప్రతిష్టలు యావత్తు యాదవ వంశానికి ఎంతో గొప్పతనాన్ని చేకూర్చాయని పి ఎల్ పి యాదవ్ కొనియాడారు..

మార్కాపురంలోని ప్రసిద్ధ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో మధ్యరంగం మండపాన్ని, వేణుగోపాలస్వామి ఆండాలమ్మ అమ్మవారు లక్ష్మీనరసింహస్వామి రంగనాయక స్వామి ఉప ఆలయాలను కూడా శ్రీకృష్ణదేవరాయలు నిర్మించారని చరిత్ర చెబుతోంది అదేవిధంగా రామానుజ స్వామి వారి ఆలయము ఆలవారులకు కూడా ప్రత్యేకమైనటువంటి ఆలయాలను ఏర్పాటు చేశారు దీనితో పాటు రాయలవారు ప్రధాన గాలిగోపురం మొదటి అంతస్తులు కూడా నిర్మించాలని చరిత్ర చెబుతుంది మార్కాపురం కోనేటిని గాని చెరువును గాని నిర్మించినటువంటి వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలని పి ఎల్ పి యాదవ్ కొనియాడారు. కోనేటి చుట్టూ నాలుగు ఆంజనేయ స్వామి ఆలయాలు నిర్మించినటువంటి ఘనత కూడా వారికే చెందుతుందని దక్షిణం వైపున ఉన్నటువంటి మీసాల ఆంజనేయ స్వామి భారీ విగ్రహం సూపర్ లను ఆకట్టుకుంటుందని తెలిపారు నాలుగు మాడవీధులను ఏర్పాటు చేసి నాలుగు మండపాలను కూడా ఏర్పాటు చేసినటువంటి చరిత్ర వారికి ఉన్నదని వీటితో పాటు పారువేట సందర్భంగా దసరా మండపాన్ని సంక్రాంతి మండపాలను కూడా రాయల వారు ఏర్పాటు చేశారని పి ఎల్ పి యాదవ్ తెలిపారు. 1529లో శ్రీకృష్ణదేవరాయల వారు పరమపదించినట్టుగా చరిత్ర పుస్తకాల ద్వారా తెలుస్తున్నదని కూడా ఆయన తెలిపారు..బీసీ భవన్ లో నిర్వహించిన శ్రీకృష్ణదేవరాయల వారి యొక్క జయంతి వేడుకలలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్,వంకేశ్వరం శ్రీనివాస్, అడక రాజగోపాల్ యాదవ్,గుమ్మా రాజగోపాల్యాదవ్,బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ , పిన్నిక చక్రపాణి యాదవ్, బత్తుల అల్లూరి యాదవ్,తాళ్ళ అల్లూరి యాదవ్,బుర్రి బుల్లెట్ శ్రీను యాదవ్ ఒబినబోయిన లక్ష్మీ నారాయన యాదవ్,బాల యాదవ్ పృథ్వీ యాదవ్ ,రాంబాబు ముదిరాజ్ ,నాగం రామకృష్ణ యాదవ్ వెంకటేష్ యాదవ్ అల్లం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy



# మృతుల కుటుంబాలకు ఆదుకోవాలి - గుమ్మా బాల నాగయ్య

అగ్ని న్యూస్,మార్కాపురం(జనవరి 17): ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందిన వారి కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం,రెండు ఎకరాల భూమిని కేటాయించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాల నాగయ్య డిమాండ్ చేశారు. బెస్తవారపేట మండలంలో కలగోట్ల గ్రామం దగ్గర జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన మల్లాపురం శ్రీను, మొండెం కాశయ్యల మృతదేహాలను శుక్రవారం భూపతి పల్లి గ్రామంలో సందర్శించారు.

# మెరైన్ పోలీసు స్టేషన్ లో సిబ్బంది కొరత



## - తీర ప్రాంత పరిరక్షణ సాధ్యమేనా?

అగ్ని న్యూస్,సింగరాయకొండ(జనవరి 17): రాష్ట్రం లో తీర ప్రాంత విస్తీర్ణం అత్యధిక శాతం ప్రకాశం జిల్లాలో ఉంది. ఇటు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అటు బాపట్ల జిల్లా మధ్య ఉంది ప్రకాశం జిల్లా తీర ప్రాంతం.విశాలమైన తీర ప్రాంత పరిరక్షణ, సముద్ర మార్గం కేంద్రంగా చేసుకుని దేశ సమగ్రత పటిష్టతని దెబ్బ తీసే విధంగా తీవ్ర వాదుల కదలికలు, అక్రమ చొరబాటు దారులు నేరస్తుల నియంత్రణ తీర ప్రాంత పరిరక్షణని దృష్టి లో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా తీర ప్రాంత పరిరక్షణ పోలీస్ విభాగాన్ని ఏర్పాటు కు చర్యలు చేపట్టింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా రామాయపట్నం కేంద్రంగా అరవై మంది సిబ్బంది తో ప్రత్యేక మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రకాశం జిల్లా తీర ప్రాంతం ఉంటుంది. రామాయ పట్నం కేంద్రంగా నిత్యం తీర ప్రాంత గస్తీ కి ప్రత్యేకించి మెరైన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉంటుంది. అప్పటి ప్రభుత్వం సిఐ తో పాటు ఇద్దరు ఎస్సై లు, ఇద్దరు ఎఎస్సై లు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ లు,ఆరుగురు హోమ్ గార్డ్ లు తోపాటు,మరో నలభై తొమ్మిది మంది పోలీస్ సిబ్బంది తో మెరైన్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేసింది.అయితే వివిధ కారణాల తో ప్రస్తుతం కేవలం ఇరవై మూడు మంది సిబ్బంది తో మాత్రమే మొక్కుబడిగా స్టేషన్ నిర్వహణ జరుగుతుంది. సిఐ, ఇద్దరు ఎస్సై లు,ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ లు ఆరుగురు హోమ్ గార్డ్ లతోపాటు మరో పన్నెండు మంది పోలీస్ సిబ్బంది తో స్టేషన్ నిర్వహణ తీరప్రాంత పరిరక్షణ విధులు నిర్వహిస్తున్నారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎ ఎస్సై లు బదిలీ పై వెళ్ళారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే పని చేస్తున్న సిబ్బంది దశాబ్దం పైగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని వీటికి ఏటువంటి బదిలీలు లేవంటే ఎంత ఉదాసీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తగిన సిబ్బంది లేకుండా ప్రభుత్వం ఆశించిన ఫలితాలు సాధించేందుకు ఏవిధంగా వీలు పడుతుంది అని ఆలోచించే అధికారి గానీ ప్రజా ప్రతినిధులు గానీ ప్రభుత్వం గానీ లేకపోవడం గమనార్హం. సింగరాయకొండ మండలం కేంద్రంగా పాకల సముద్ర తీరంలో మెరైన్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినా ప్రత్యేక వ్యవస్థ కల్పించినా ఫలితం శూన్యం. ఈ తీరంలో తరచు పర్యాటకులు, భక్తులు సముద్ర స్నానానికి రావడం ప్రమాద వశాత్తూ సముద్రం లో స్నానం చేస్తుండగా సముద్రం లోనికి కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి పండుగలు, పరవడి రోజులు, ప్రత్యేక రోజులలో పర్యాటకులు భక్తులు విశేషంగా పాకల బీచ్ కి వచ్చి సముద్ర స్నానాలు చేస్తుంటారు. ప్రమాదాలు జరిగిన సందర్భంలో హడావుడి చేసే ప్రభుత్వ యంత్రాంగం సమన్వయ లోపంతోనో, పని వత్తిడి ఎక్కువగా ఉండడం తోనో,సిబ్బంది కొరతతో కారణంగానో, సిబ్బంది ఇబ్బందుల వల్ల నో ముందస్తు జాగ్రత్తలు, ప్రజలకు అవగాహన కల్పించడం,ప్రణాలికలు, బందో బస్తు వ్యూహాలు,లా అండ్ ఆర్డర్ పోలీస్, మెరైన్ పోలీసు, పంచాయితీ, రెవెన్యూ, మత్స్య శాఖ,పర్యాటక శాఖ సమన్వయం లోపం కారణంగానో తరచు ఇలాంటి సంఘటనలు ప్రమాదాలు మరణాలు చోటు చేసుకుంటు న్నాయి. ఇప్పటి కైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మెరైన్ పోలీసు స్టేషన్ కి పూర్తి స్థాయి సిబ్బంది నియామకం చేసి తగిన వసతులు కల్పించడం తో పాటు వనరులు మెరుగు పరిషత్ తీర ప్రాంతానికి, ప్రజలకు మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భంలో హడావుడి చేయడం కాకుండా ముందస్తు జాగ్రత్తలు ప్రణాళిక తో తీర ప్రాంత పరిరక్షణ మృతుల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రమాణాలు పాటించని 13 ఆటోలు స్వాధీనం




అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 17): పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం,బ్యాక్ సీటు కలిగి ఉన్న 13 ఆటోలను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్ఐ సైదు బాబు తెలిపారు. నిబంధనలు పాటించని ఆటోలను అదుపులోకి తీసుకని పోలీసు స్టేషన్ కు తరలించినట్లు చెప్పారు.ఆటోలలో సైడ్ సీట్లు, వెనుక సీట్లను ఏమాత్రం ఉపేక్షించేది లేదు అని అన్నారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని ఎస్ఐ తెలిపారు.

# నాసిరకం రోడ్లు నిర్మిస్తే జైలుకే..!



(అగ్ని ప్రతినిధి,న్యూఢిల్లీ)

నాసిరకం రోడ్డు నిర్మిస్తే కాంట్రాక్టర్లపై, ఇంజనీర్లపై, సంబంధిత అధికారుల పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇక నుండి వాసిరకం రోడ్డు నిర్మిస్తే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రోడ్లు వేస్తూ, ప్రజల సొమ్మును స్వాహా చేసినట్లు తెలిపారు. ఇలాంటి చర్యలను తీవ్రమైన నేరం గా భావించాలని అన్నారు. నాసిరకం రోడ్ల తోటి జనాల్ని ఇబ్బంది పెడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపించాలని పేర్కొన్నారు.



## ట్రైబల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ సెంటర్ లు ఏర్పాటు చేయాలి



- ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి
- గిద్దలూరు పట్టణంలో ఎస్టీపీ స్కీం అమలు చేయాలి
- వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడికి నిధులు మంజూరు చేయాలి
- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కు విన్నపించిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు(జనవరి 17):నియోజకవర్గం లోని ట్రైబల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కి వినతి పత్రం అందజేశారు. ఆధార్ కార్డు లేకపోవడం వలన గిరిజనులు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని తెలియజేశారు. గిద్దలూరు నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లో అనేక కుటుంబాలకు ఆధార్ కార్డులు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఆధార్ గుర్తింపు కార్డులను అందచేయాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గం లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిమెంటు రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, గిద్దలూరు పట్టణంలో సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఎస్టిపి స్కీమ్ అమలు చేయాలని, రాబోయే వేసవికాలంలో నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## కొమరోలు..నల్లగుంట్ల లో పొలం పిలుస్తోంది




అగ్ని న్యూస్, కొమరోలు (జనవరి 17):

మండలంలోని నల్లగుంట్ల, కొమరోలు గ్రామాలలో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25 కి సంబందించి ఇ-పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది కావున రైతులు అందరూ తప్పనిసరిగా రబీ సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఇ-పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి మరియు అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర మరియు సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయలు అందాలంటే తప్పనిసరిగా ఇ.పంట నమోదు చేసుకొని ఉండాలని తెలిపారు.గ్రామ సభ అనంతరం శనగ పంటను పరిశీలించి,చీడ పీడలు మరియు వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శ్రీనివాస రెడ్డి, బి. నాన్సీ ఆర్నాల్డ్, రైతులు పాల్గొన్నారు.



## అన్యమతస్థులకు దేవాలయ ప్రవేశం లేదు: హైకోర్ట్ సంచలన తీర్పు



(అగ్ని ప్రతినిధి,చెన్నై)

ఇకపై అన్యమతస్థులకు దేవాలయ ప్రవేశం లేదని తమిళనాడు హైకోర్ట్ సంచలన తీర్పును ఇచ్చింది. ఈ సంధర్బంగా హైకోర్ట్ తీర్పునిస్తూ "హిందూ ఆలయాలు పిక్నిక్ స్థలాలు కాదు, హిందూ దేవాలయాలు పవిత్రతకు నిలయాలు. హిందూ ధర్మంపై నమ్మకం లేనివారికి ఆలయంలోకి ప్రవేశం ఎందుకు?? ఇకపై ఇతర మతస్థులకు ఆలయాలలో ప్రవేశం లేదు. ఒక వేళ అన్యమస్థులెవరైనా దేవాలయాలలోకి రావాలని కోరుకుంటే వారు తప్పనిసరిగా "నేను హిందూ దేవీ దేవతలను నమ్ముతున్నాను" అని ఆలయ సిబ్బంది వద్ద సంతకం పెట్టి దేవాలయంలోకి వెళ్ళాలి" అని మద్రాస్ హైకోర్ట్ సంచలన తీర్పును ఇచ్చింది. కాగ మద్రాస్ హైకోర్ట్ ఇచ్చిన ఈ తీర్పుతో డిఎంకె ప్రభుత్వం గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయింది.

## క్రికెట్ పోటీల్లో త్రిపురాంతకం హెూం టీం అద్భుతమైన ప్రతిభ




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (జనవరి 17) :

యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వైఎస్.ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో శుక్రవారం జరిగిన 2వ రౌండ్ 5వ మ్యాచ్ లోమొదట బ్యాటింగ్ త్రిపురాంతకం హెూం టీం 123 పరుగులు చేయగా పెద్దారవీడు మండలం సుంకేసుల టీం 43 స్కోర్ చేశారు.. త్రిపురాంతకం హెూం టీం అద్భుతమైన బౌలింగ్ బ్యాటింగ్ చేసి ఘనవిజయం సాధించింది.ఇప్పటి దాకా జరిగినటోర్నమెంట్లో హైయెస్ట్ స్కోర్ 123 పరుగులు కావడం విశేషం. మంచి ప్రతిభచూపిన క్రీడాకారులను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అభినందించారు.



# విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు




అగ్ని న్యూస్, కొమరోలు (జనవరి 17) :

కోమరోలు సెక్షన్ లో మార్కాపురం డివిజన్ లోని డి ఈ ఈ,ఏ ఈ మరియు విజిలెన్స్ సిబ్బంది 56 బృందాలుగా ఏర్పడి 1721సర్వీస్ లను తనీఖీ లు చేసి వాటిలో మీటర్లు లేకుండా విద్యుత్ వాడుతున్న 18 సర్వీస్ లకు 1,89,000 రూపాయలు అపరాద రుసుము విధించారు. మీటర్లు ఉన్నప్పటికీ అక్రమ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 21 సర్వీస్ లకు 2,81,000 రూపాయలు అపరాద రుసుము,అనుమతించిన కేటగిరి కంటే ఎక్కువ విద్యుత్ వాడిని 2 సర్వీస్ లకు 8000 రూపాయలు అపరాద రుసుము, అనుమతించబడిన లోడు కంటే అదనంగా వాడిన 86 సర్వీస్ లకు 6,28,000 రూపాయలు అపరాద రుసుము విధించడం జరిగింది అని ఈ ఈ,డి పి ఈ టి.హైమావతి తెలిపారు.ఈ దాడుల్లో ఎలక్ట్రికల్ డి ఈ ఈ లు,ఏ ఈ ఈ లు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దేవనగరం ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు





అగ్ని న్యూస్,గిద్దలూరు(జనవరి 17):

మండలం లోని దేవనగరం గ్రామంలో గురువారం జరిగిన ఘర్షణ ఘటనపై సిఐ సురేష్ విచారణ చేపట్టారు. శ్రీకాంత్ తనపై దాడికి పాల్పడినట్లు కోటేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కోటేశ్వర్ రెడ్డి తలకు బలమైన గాయం కావడంతో కోటేశ్వర్ రెడ్డిని వారి బంధువులు ఆసుపత్రికి తరలించారు.అంతకు ముందు నగదు చెల్లింపు విషయంలో తలెత్తిన వివాదంలో శ్రీకాంత్.. నరసింహుల తో పాటు కోటేశ్వర్ రెడ్డి మరియు సంబంధిత బంధువుల మధ్య వాగ్వాదం జరిగింది. శ్రీకాంత్ కు చెందిన ఇంటిలో పెట్రోల్ పోసి నిప్పు అంటించడంతో ఇంటిలో వస్తువులన్నీ కాలిపోయాయి ప్రత్యర్థులు తమ ఇంటిలో పెట్రోల్ పోసి నిప్పంటించినట్లుగా శ్రీకాంత్ ఆరోపించారు. తనపై దాడి చేస్తున్న సమయంలో ఘర్షణ జరిగినట్లుగా శ్రీకాంత్ వెల్లడించాడు కోటేశ్వర్ రెడ్డి మరియు శ్రీకాంత్ పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సీఐ సురేష్ దర్యాప్తు చేస్తున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)